ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 17.08.2025 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు న్యూఢిల్లీలో 11 వేల కోట్ల రూపాయల విలువైన రెండు ప్రధాన జాతీయ రహదారి ప్రాజెక్టులను ప్రారంభిస్తారు.
2. విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ నిన్న న్యూఢిల్లీలో దక్షిణ కొరియా విదేశాంగ మంత్రి చో హ్యున్‌తో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు.
3. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో మన దేశ ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు 47 శాతానికి పైగా పెరిగాయని వాణిజ్య - పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ అన్నారు.
4. భారత అంతరిక్ష వ్యోమగామి గ్రూప్ కెప్టెన్ శుభాంషు శుక్లాకు - ఈ తెల్లవారుజామున ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది.

-----------------------

## PM - DELHI PROJECTS

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు న్యూఢిల్లీలో సుమారు 11 వేల కోట్ల రూపాయల విలువైన రెండు ప్రధాన జాతీయ రహదారి ప్రాజెక్టులను ప్రారంభిస్తారు. వీటిలో ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వే ఢిల్లీ విభాగం, అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్-II ఉన్నాయి. ఈ సందర్భంగా జరిగే సభలో మోదీ ప్రసంగిస్తారు. జాతీయ రాజధాని ప్రాంతం (NCR)లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి గణనీయమైన ప్రోత్సాహాన్ని అందించడం ద్వారా పౌరులకు 'జీవన సౌలభ్యాన్ని' పెంపొందించడానికి ప్రభుత్వం నిబద్ధత కలిగి ఉందని ప్రధానమంత్రి ఒక సామాజిక మాధ్యమ పోస్ట్ లో పునరుద్ఘాటించారు. ఢిల్లీ దాని పరిసర ప్రాంతాలలో అనుసంధానాన్ని గణనీయంగా మెరుగుపరచడం, ప్రయాణ సమయాన్ని తగ్గించడం, ట్రాఫిక్‌ను సులభతరం చేయడం లక్ష్యంగా

ప్రభుత్వం ఈ ప్రాజెక్టులను అభివృద్ధి చేసినట్లు ప్రధానమంత్రి కార్యాలయం ఒక ప్రకటన తెలిపింది.

**NSD**

---------------------

**JAISHANKAR - KOREAN FM**

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ నిన్న న్యూఢిల్లీలో దక్షిణ కొరియా విదేశాంగ మంత్రి చో హ్యున్‌తో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. వాణిజ్యం, ఉత్పాదక రంగం, సముద్రయానం, ప్రజల మధ్య సంబంధాలు వంటి రంగాలలో ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించే లక్ష్యంతో ఈ చర్చలు జరిగినట్లు డాక్టర్ జైశంకర్ ఒక సామాజిక మాధ్యమ పోస్టులో తెలిపారు. కృత్రిమ మేధస్సు, సెమీకండక్టర్లు, క్లీన్ ఎనర్జీ, రక్షణ వంటి అభివృద్ధి చెందుతున్న రంగాలలో కొత్త అవకాశాలను కూడా అన్వేషించామని జైశంకర్ చెప్పారు. ఇండో-పసిఫిక్ ప్రాంతం, ప్రస్తుత ప్రపంచ పరిణామాలపై కూడా తాము అభిప్రాయాలు పంచుకున్నామని మంత్రి పేర్కొన్నారు.

**BYTE- DR S JAISHANKAR**

దక్షిణ కొరియా విదేశాంగ మంత్రి చో హ్యున్ మీడియాతో మాట్లాడుతూ.. ఉగ్రవాదం విషయంలో తమ దేశం చాలా కఠినంగా ఉందని అన్నారు. పహల్గామ్ ఉగ్రదాడి గురించి మాట్లాడుతూ... దక్షిణ కొరియా ఏ ఉగ్రవాద దాడినైనా గట్టిగా వ్యతిరేకిస్తుందని అన్నారు. తమ దేశం భారత ప్రభుత్వానికి, ప్రజలకు అండగా నిలుస్తుందని అన్నారు.

**BYTE : CHO HYUN**

**NSD**

---------------------

**BJP PARLIAMENTARY BOARD**

ఈరోజు న్యూఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో పార్టీ పార్లమెంటరీ బోర్డు సమావేశం జరుగుతుంది. పార్టీ పార్లమెంటరీ బోర్డు సభ్యులందరూ ఈ సమావేశానికి హాజరవుతారు. ఉపరాష్ట్రపతి అభ్యర్థిపై చర్చలు జరిగే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి.ఈ నెల 6న అధికార ఎన్డీఏ నాయకులు - ఉపరాష్ట్రపతి ఎన్నికకు ఎన్డీఏ అభ్యర్థిని ఖరారు చేయడానికి -

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బిజెపి అధ్యక్షుడు జగత్ ప్రకాష్ నడ్డాలకు అధికారం ఇస్తూ ఏకగ్రీవంగా ఒక తీర్మానాన్ని ఆమోదించారు. లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీలో ఎన్డీఏకు మెజారిటీ ఉంది.

ఉపరాష్ట్రపతి ఎన్నికకు నామినేషన్లు గురువారం వరకు దాఖలు చేయవచ్చు. వచ్చే నెల 9న ఎన్నికలు జరుగుతాయి. జగదీప్ ధంఖర్ రాజీనామా కారణంగా ఎన్నిక తప్పనిసరి అయింది.

**NSD**

---------------------

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని Updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ airnews_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel కి సబ్ స్క్రైబ్ చేయండి.

**--------------------**

## BIHAR RAHUL YATRA

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, లోక్ సభ లో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ బీహార్ లోని ససారం నుండి ఓటు హక్కుల యాత్రను ఈ రోజు ప్రారంభిస్తారు. బీహార్ లోని 25 జిల్లాల మీదుగా 16 రోజుల పాటు ఈ యాత్ర సాగుతుంది. ఈ సందర్భంగా సుమారు 13 వందల కిలో మీటర్ల వరకు రాహుల్ గాంధీ యాత్ర సాగుతుందని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షుడు అఖిలేష్ ప్రసాద్ సింగ్ మీడియాకు తెలిపారు. రాష్ట్రీయ జనతాదళ్ తో సహా ఇండి కూటమి నాయకులు, తేజస్వీ ప్రసాద్ యాదవ్ పార్టీ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. సవరించిన ఎన్నికల జాబితాలో అవకతవకలపై ఈ యాత్రలో ప్రధానంగా దృష్టి సారించనున్నట్లు అఖిలేష్ ప్రసాద్ సింగ్ తెలిపారు.

**NSD**

---------------------

## GOYAL- ELECTRONICS EXPORT

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో భారత్ - ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు 2024-25 ఇదే త్రైమాసికంతో పోలిస్తే 47 శాతానికి పైగా పెరిగాయని వాణిజ్య - పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ అన్నారు. ఇది మేక్ ఇన్ ఇండియాలో ఒక చెప్పుకోదగిన పరిణామమని అన్నారు. గత దశాబ్ద కాలంలో ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తిలో 31 బిలియన్ డాలర్ల నుండి 133 బిలియన్ డాలర్లకు అభివృద్ధి చెందిందని సామాజిక మాధ్యమ పోస్టులో గోయల్ పేర్కొన్నారు. తయారీ రంగంలో దేశాన్ని ఆత్మనిర్భర్‌గా మార్చడానికి ప్రభుత్వం అనేక అవకాశాలను కల్పించిందని, తద్వారా భారత్ 2014లో రెండు మొబైల్ తయారీ యూనిట్ల నుండి, నేటికి 300 కంటే ఎక్కువ యూనిట్లను కలిగి ఉందని గోయల్ చెప్పారు. మొబైల్ దిగుమతిదారు నుండి ప్రపంచంలో రెండవ అతిపెద్ద మొబైల్ ఫోన్ తయారీదారుగా మారడం గొప్ప పరిణామాల్లో ఒకటి అని ఆయన అన్నారు. ఎలక్ట్రానిక్స్ రంగం పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలను కూడా సృష్టించిందని, సౌర మాడ్యూల్స్, నెట్‌వర్కింగ్ పరికరాలు, ఛార్జర్ అడాప్టర్లు, ఎలక్ట్రానిక్ విడిభాగాలు కూడా ఎగుమతుల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయని మంత్రి అన్నారు.

**NSD**

---------------------

## ASTRONAUT SHUKLA - RETURN

భారత అంతరిక్ష వ్యోమగామి గ్రూప్ కెప్టెన్ శుభాంషు శుక్లా - ఈ తెల్లవారుజామున ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తా, ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి. నారాయణన్ విమానాశ్రయంలో ఆయనకు ఘన స్వాగతం పలికారు. శుక్లా వెంట ఆయన భార్య, కుమారుడు కూడా ఉన్నారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం ISSను సందర్శించిన తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టించిన తర్వాత, శుభాంషు శుక్లా - భూ ఉపరితల వాతావరణానికి అలవాటు పడేందుకు - అమెరికాలో పునరావాసం పొందారు.

ఈ సంవత్సరం జూన్ 25న ఫ్లోరిడాలోని కెన్నెడీ స్పేస్ సెంటర్ నుండి ప్రారంభించబడిన NASA ఆక్సియం-4 మిషన్‌ను ఆయన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మిషన్ సమయంలో, అంతరిక్షంలో శాస్త్రీయ పరిశోధనలను ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో శుక్లా సంచలనాత్మక మైక్రోగ్రావిటీ ప్రయోగాలను నిర్వహించారు. గత నెల 15న ఆయన సురక్షితంగా భూమికి తిరిగి వచ్చారు. వచ్చే ఏడాది చివరి నాటికి ప్రారంభించనున్న భారతదేశపు మొట్టమొదటి మానవ అంతరిక్ష ప్రయాణ మిషన్ గగన్‌యాన్ కోసం షార్ట్ లిస్ట్ చేయబడిన వ్యోమగాములలో శుక్లా ఒకరు.

**NSD**

---------------------

**IMD-WEATHER**

తెలంగాణ, మహారాష్ట్ర, గుజరాత్, గోవా రాష్ట్రాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. గుజరాత్, దక్షిణ విదర్భలో కొంకణ్, గోవా, మధ్య మహారాష్ట్రలో రాబోయే మూడు రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని కూడా వాతావరణ శాఖ తెలిపింది. కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు, కేరళ, మాహే కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాంలలో కూడా రాబోయే రెండు, మూడు రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, తూర్పు రాజస్థాన్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, హర్యానాలలో రాబోయే మూడు, నాలుగు రోజుల్లో ఇలాంటి పరిస్థితులే ఉంటాయని తెలిపింది.

**NSD**

---------------------

**EVE INDIA-TRUMP-PUTIN OVERALL**

ప్రపంచ శాంతి స్థాపన దిశగా అమెరికా, రష్యా అధ్యక్షులు తీసుకున్న నిర్ణయాన్ని భారత్ స్వాగతించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య

అమెరికా లోని అలాస్కాలో జరిగిన శిఖరాగ్ర సమావేశంపై మన దేశం సానుకూలంగా స్పందించింది.

**NSD**

---------------------

**SHUKLA** **MP-I**
**17.08.2025**
**PM - DELHI PROJECTS**

Prime Minister Narendra Modi will inaugurate two major National Highway projects worth around 11 thousand crore rupees in New Delhi today. These projects include the Delhi section of the Dwarka Expressway and Urban Extension Road-II (UER-II). In a social media post, Prime Minister reaffirmed the government's unwavering commitment to enhancing the 'Ease of Living' for citizens by giving a significant boost to infrastructure development in the National Capital Region (NCR). A statement from the Prime Minister's Office said these projects have been developed as part of the government's comprehensive plan to decongest the national capital, aiming to significantly improve connectivity, reduce travel time, and ease traffic in Delhi and its surrounding areas. On the occasion, Mr. Modi will also address the gathering.

The 10.1 km-long Delhi section of the Dwarka Expressway has been developed at a cost of around 5,360 crore rupees. This section will provide multi-modal connectivity to Yashobhoomi, the DMRC Blue and Orange lines, the upcoming Bijwasan railway station, and the Dwarka cluster Bus Depot.

The Alipur to Dichaon Kalan stretch of UER-II, along with new links to Bahadurgarh and Sonipat, is being constructed at a cost of around 5,580 crore rupees. It will ease traffic on Delhi's Inner and Outer Ring Roads, as well as at busy points like Mukarba Chowk, Dhaula Kuan, and NH-09.

**CB/SAKLEN/BAIG/PIB/X/0354**

**SHUKLA** **MP-I**
**18.08.2025**

**JAISHANKAR - KOREAN FM**

External Affairs Minister Dr S Jaishankar held a bilateral meeting with his South Korean counterpart, Cho Hyun, in New Delhi yesterday. In a social media post, Dr Jaishankar said that the two leaders engaged in productive discussions aimed at advancing bilateral cooperation in areas including trade, manufacturing, maritime, and people-to-people exchanges. He said, they also explored new opportunities in emerging sectors, including artificial intelligence, semiconductors, clean energy, and defence. The Minister noted that they also exchanged views on the Indo-Pacific region and current global developments. During the meeting, Dr Jaishankar also expressed appreciation for the deepening convergences and expanding engagement between the two countries as they mark the 10th anniversary of their Special Strategic Partnership.

**BYTE- DR S JAISHANKAR**

**https://www.youtube.com/watch?v=V9AWNUaRWTU**

South Korean Foreign Minister Cho Hyun said that his country is very stern and firm on the issue of terrorism. He was speaking to media in New Delhi. On the Pahalgam terror attack, Mr Hyun said, South Korea is strongly against any terrorist attack. He said, South Korea stand by the Indian government and the people of India.

**(BYTE : CHO HYUN)**

**https://x.com/ANI/status/1956693596544885061**

**CB/ANUPAM/SAKLEN/0435**

**SHUKLA MP-I 17.08.2025**

**GOYAL- ELECTRONICS EXPORT**

Commerce and Industry Minister Piyush Goyal has said that India's electronics exports have seen a surge of over 47 per cent in first quarter of 2025-26 over the same quarter in 2024-25. In a social media post, Mr Goyal said, it is a sweet success story for Make In India, which has led to an exponential growth in the electronics production from 31 billion dollars to 133 billion dollars in a decade beginning 2014-15.

He said, the government has created several enablers for making India Aatmanirbhar in manufacturing. Mr Goyal said, as a result, India has moved from having two mobile manufacturing units in 2014 to over 300 today. He said, one of the greatest journeys has been the transformation

from a mobile importer to becoming the world's second-largest mobile phone manufacturer. The Minister said, the electronics sector has also generated large-scale employment opportunities with solar modules, networking devices, charger adapters and electronic parts also playing a key role in strengthening the exports.

**CB/ANUPAM/0418**

**SHUKLA MP-I**
**17.08.2025**

**ASTRONAUT SHUKLA - RETURN**

India’s space hero, Group Captain Shubhanshu Shukla, received a warm welcome upon his arrival at Delhi’s International Airport early this morning. He was warmly received at the airport by Union Minister Dr. Jitendra Singh, Delhi Chief Minister Rekha Gupta, and ISRO Chairman Dr. V. Narayanan. His wife and son were also present to welcome him home. After making history as the first Indian to visit the International Space Station (ISS), Shubhanshu Shukla underwent rehabilitation in the United States to recover from the physical demands of his groundbreaking mission.

He piloted NASA's Axiom-4 mission, which launched from Kennedy Space Centre in Florida on 25th June, this year. During the mission, Shukla conducted groundbreaking microgravity experiments aimed at advancing scientific research in space. He safely returned to Earth on 15th of last month.

Taking to Instagram, Shukla shared an emotional post reminiscing about his journey and the excitement of reuniting with friends and family.

Shukla, a decorated astronaut and Indian Air Force officer, played a key role in the Axiom-4 mission. He is also one of the astronauts shortlisted for India’s first human spaceflight mission, Gaganyaan, which is set to launch by the end of next year.

**CB/BAIG/NET/0408**

**SHUKLA MP-I**
**17.08.2025**

**BJP PARLIAMENTARY BOARD**

A meeting of BJP parliamentary board is expected to be held at the party headquarters in New Delhi today. All parliamentary board members of the party will attend the meeting. Party Sources said, discussions is likely to be held on the candidate for the Vice Presidential elections.

On 6th of this month, leaders of the ruling National Democratic Alliance (NDA) had unanimously passed a resolution authorising Prime Minister Narendra Modi and BJP president Jagat Prakash Nadda to finalise the NDA's candidate for the Vice-Presidential election.

The NDA enjoys a comfortable majority in the electoral college, which includes members of the Lok Sabha and Rajya Sabha.

Nominations for the Vice Presidential Election can be filed till Thursday. The election will be held on 9th of next month. The election has been necessitated due to the resignation of Jagdeep Dhakhar.

**CB/ANUPAM/0400**

**KGS EP-I 16.08.2025**

**IMD-WEATHER**

The Indian Meteorological Department (IMD) has issued **red alert over the parts of Telangana, Maharashtra, Gujarat and Goa today** due to extremely heavy falls. IMD has forecast extremely heavy rainfall over Gujarat and South Vidharbha today while over Konkan, Goa and Madhya Maharashtra during the next three days. The weather agency has also predicted heavy to very heavy rainfall over Karnataka, Telangana, Tamil Nadu, Kerala, Mahe Coastal Andhra Pradesh and Yanam during the next two to three days. Similar conditions will be present over Madhya Pradesh, Chhattisgarh, Odisha, East Rajasthan, Uttarakhand, Himachal Pradesh and Haryana during the next three to four days. These conditions will also prevail over Northeast India during the next seven days. According to IMD light rainfall conditions will be present over Delhi NCR during the next three days.

**<><>SHIVANG/ADARSH/2030 HRS**